


Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 145 | ఆదివారం 2 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50


## సుస్థిర ప్రభుత్వంతోనే..

# సుపరిపాలన

- కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే పరమావధి
- ఇప్పటి వరకు పింఛన్లకు రూ.50,764 కోట్ల వ్యయం
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి
- సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ఏర్పాట్లు
- కదిరి నియోజకవర్గం, పెద్దన్నవారిపల్లె ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనపై ముఖ్యమంత్రి విచారం
- సభలో 2 నిమిషాలపాటు మౌనం పాటించి మృతులకు సంతాపం

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత పాలకుల్లా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కే అవకాశం ఉన్నా.. ప్రజా నాయకుడిగా ప్రజల్లో ఉండేందుకే ప్రతీ నెలా స్వయంగా వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల మధ్య ఉండే మనిషిగా పరదాలు కట్టుకుని పర్యటనలు చేయడం తమకు రాదని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని పెద్దన్నవారిపల్లి లో ముఖ్యమంత్రి పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజావేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

- మిగతా 2లో..





# పలాసలో ఘోరం

- కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది దుర్మరణం
- మృతుల్లో 8 మంది మహిళలు ఒక బాలుడు
- ఏర్పాట్ల వైఫల్యమే కారణం
- ప్రధాని, సిఎం దిగ్భ్రాంతి



**పలాస, సూర్య వాస్తవం, నవంబర్ 1:** నాన్న గుడికి వెళ్లొస్తా అంటూ చెప్పి వెళ్లిన నిఖిల్ ఇక తిరిగి రాలేదు. దైవదర్శనం చేసుకొని వస్తానని చెప్పిన దువ్వు రాజేశ్వరి ప్రాణాలు గుడి వద్దే గాలిలో కలిసిపోయాయి. మరికొద్ది సేపట్లో దైవదర్శనం పూర్తి చేసుకుని తిరుగుప్రయాణం అవుదామనుకున్న వారికి మృత్యుపాశం ఎదురవుతుందని తెలీదు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లిన తమ కుమారుడికి ఇదే చివరి దర్శనమవుతుందని ఆ తల్లిదండ్రులు ఊహించలేదు. శ్రీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో మృతుల ఉదంతాలివి!. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. వారిలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు ఆస్పత్రిలో మరణించారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, 13 ఏళ్ల బాలుడు ఉన్నారు. 16 మంది గాయపడ్డారు. వీరంతా శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై ప్రధాని, కేంద్ర హోంమంత్రి, సిఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్తీక ఏకాదశి సందర్భంగా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 15 వేల మందికిపైగా సందర్శకులు పోటెత్తారు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటి అంతస్తులో ఉన్న ఈ గుడిలోకి వెళ్లడానికి, రావడానికి ఒకే మెట్ల మార్గం ఉంది. దర్శనం కోసం జనం కిక్కిరిసిపోవడంతో తోపులాట చేసుకుంది. నిలదొక్కుకోవడానికి రెయిలింగ్‌ను పట్టుకున్నారు. ఇది బలహీనంగా ఉండడంతో కూలిపోయింది. దీంతో, దాన్ని పట్టుకున్న వారంతా కింద పడిపోయారు. మెట్టుపై ఉన్న వారంతా వారిపై పడ్డారు. ఈ ఘటనతో భయాందోళనకు గురై యాత్రికులు పరుగులు తీయడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. 16 మంది గాయపడ్డారు. వారిలో నందిగాం మండలం రౌతుపురానికి చెందిన బాకి కళావతి, మందస మండలం బెల్లుపట్టియాకు చెందిన దువ్వ కుమారితోపాటు మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వీరు ముగ్గురు ఐసియులో చికిత్స పొందుతున్నారు. పలాస ప్రభుత్వాస్పత్రిలో

- మిగతా 3లో..

## మొంథా తుపాను

# రక్షణ చర్యల్లో టీమ్ స్పిరిట్

## 137 మందికి సిఎం సన్మానం




**అమరావతి సూర్య వాస్తవం, నవంబర్ 1:** మొంథా తుపానును టీమ్ స్పిరిట్‌తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో 137 మంది మొంథా తుఫాను ఫైటర్లకు సిఎం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను నష్టాన్ని తగ్గించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ అనుభవాన్ని ముమ్మందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందించాలని అన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నందనే తుపాను నష్టాన్ని తగ్గించామని చెప్పారు. రాష్ట్రంలో రాయలసీమకు కరువు, కోస్తాంధ్రకు తుపాను సమస్యలు ఉన్నాయని తెలిపారు. సమర్థనీటి నిర్వహణ, ప్రాజెక్టుల నిర్మాణంతో కరువు లేకుండా చేశామని పేర్కొన్నారు. గతంలో హరికేన్ వచ్చిన

- మిగతా 3లో..

# సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన



(మొదటిపేజీ తరువాయి)

94 శాతం స్ట్రైక్ రేట్ తో ప్రజలు గెలిపించిన కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికే పెద్దపీట వేస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. గత పాలకులు ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టుకున్నారని, వారి కంటే మెరుగ్గా ఇప్పుడు మూ

గత పాలకులు ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టుకున్నారని, వారి కంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. గతంలో హెలికాప్టర్ లో వెళ్తూ కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదని, ఇప్పడా పరిస్థితి లేదని అన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటికీ ప్రజలు తేడా గమనించాలని అన్నారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గత 25 ఏళ్లుగా గుజరాత్ లో అధికారంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారని అన్నారు. ఇప్పుడు మళ్లీ చేసిన వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చేసిన పనులు ధ్వంసం అయితే మళ్లీ వాటినే పునరుద్ధరించటం కష్టతరం అవుతుందని..ప్రజలంతా ఆలోచించి ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**పింఛన్లపై చేసిన వ్యయం దేశంలోనే అతిపెద్ద డీబీటీ**

"మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. వయోవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేతలు, గీత కార్మికులు... ఇలా 28 వర్గాలకు పింఛన్ అందిస్తూ న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పింఛన్లపై రూ.50,764 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఇందులో ఒక్క మహిళలకే 59 శాతం అంటే రూ.29,951 కోట్లు పింఛన్లు అందిస్తున్నాము. రాష్ట్రంలో 4.93 కోట్ల మంది జనాభా ఉంటే...అందులో 13 శాత మందికి పెన్షన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెంటనే మంజూరు చేస్తోంది. ఈ నెలలోనే కొత్తగా 8,151 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,55,398 మందికి రూ.127 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,026 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**టెక్నాలజీతో తుఫానును నష్టాన్ని గణనీయంగా తగ్గించాం**

"టెక్నాలజీ సాయంతో తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయగలిగాం. మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశాం. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో సేవలు అందించారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. చీఫ్ సెక్రటరీ నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వరకూ తుఫానుపై ప్రజలను అప్రమత్తం చేశారు. విపత్తుపై ముందుగానే ప్రజలను హెచ్చరించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నేను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చి అప్రమత్తం చేశాం. తుపాను వల్ల జరిగిన నష్టం తాలూకు ప్రాథమిక అంచనాలను కేంద్రానికి నివేదిక రూపంగా పంపించాం. "అని ముఖ్యమంత్రి తెలిపారు.

**కాశీబుగ్గ దుర్ఘటన అత్యంత బాధాకరం**

"శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచి వేసింది. తొక్కిసలాట ఘటనలో 9 మంది మరణించడం బాధను కలిగించింది. మొంథా తుపాను వల్ల ప్రాణనష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాం. కానీ కొందరు ప్రైవేటు వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆలయ నిర్వాహకుడు ముందుగానే సమాచారం ఇచ్చి ఉంటే పోలీసులు పటిష్ట చర్యలు తీసుకునేవారు. తొక్కిసలాటకు కారణమైన వారిని కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని సీఎం అన్నారు. ప్రజావేదిక సభ ఆరంభం అవుతూనే ఈ ఘటనపై రెండు నిముషాలు మౌనం పాటించాలని ప్రకటించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు సహా బహిరంగ సభకు హాజరైన ప్రజలంతా మృతులకు సంతాపంగా లేచి నిల్చుని మౌనం పాటించారు.

**ఫేక్ పార్టీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

"అభివృద్ధి ,సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళ్తుంటే ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. వారి జీవితమే ఫేక్. మనం పులివెందులకు కూడా నీరిస్తే వారు గొడ్డలి వేటుతో రక్తపాతం సృషించారు. నాడు సొంత బాబాయిని గొడ్డలితో చంపి సీఎంగా ఉన్న నాపై నేరం నెట్టేశారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా.? అసలు వారికి రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఉందా.? రాయలసీమ ఫ్యాక్షన్ ను, హైదరాబాద్ లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచి వేశాను. అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కర్నూలులో బస్సు ప్రమాదం జరిగినా నీచంగా శవ రాజకీయం చేశారు. బైక్ పై వెళ్లిన వ్యక్తి బెల్ట్ షాపులో కల్తీ మద్యం తాగడం వల్లనే ప్రమాదం జరిగిందని సాక్షి పేపర్, చానల్లో ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపై కేంద్రానికి త్వరలో ఓ లేఖ రాస్తాను. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మరో ఘటనలో రెండు కులాల మధ్య వివాదంగా మార్చి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యాం. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు"అని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది**

"పదేళ్ల క్రితం జరిగిన చిత్తూరు మాజీ మేయర్ దంపతుల మర్డర్ కేసులో 5 గురికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అన్న దానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ. రాష్ట్రంలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా నుంచి తప్పించుకోలేరు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుంది. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయి. ఇకపై ఏమాత్రం ఉపేక్షించేది లేదు. అన్నిటినీ బయట పెడతాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో డేటా సెంటర్ పెడుతోంది. విశాఖలో జరగబోయే సదస్సుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చింది. రాయలసీమను ఎవరూ బాగు చేయలేరని అందరూ ఆశలు వదిలిపెట్టారు. కానీ సీమను రతనాల సీమగా మార్చి చూపించాం. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ప్రవేశపెట్టాం. ఆనాడు అనంతపురం జిల్లాలో ఒక్క పచ్చని చెట్టు కనపడేది కాదు. ఇప్పుడు ప్రతి చెరువు కళకళలాడుతోంది. పులివెందులకు కూడా నీరు ఇవ్వలేకపోయిన వ్యక్తులు రాజకీయ లబ్దికోసం విమర్శలు చేస్తున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి**

"పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. గతంలో సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో నా దగ్గర మాట తీసుకున్నారు. పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాల్లో నీటి సమస్య తీర్చేందుకు ప్రాజెక్టులు నేను కట్టిస్తాను...వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలని సత్యసాయి బాబా నన్ను కోరారు. ఎల్ అండ్ టీ ద్వారా ఆ పనులు చేయించాను. కానీ గత పాలకులు వాటిని నిలిపి వేశారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను 13 నుంచి 23వ తేదీ వరకూ నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ లతో కమిటీ వేశాం. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుంది. అలాగే అభివృద్ధి పనులతో కదిరి నియోజకవర్గ స్వరూపాన్నే మారుస్తున్నాం. కదిరి శ్రీ లక్ష్మీ నర్సింహ క్షేత్రంలో మాఢ వీధుల అభివృద్ధితో పాటు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దివ్య క్షేత్రంగా మార్చుతాం." అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్రప్రసాద్, సవితమ్మ, శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీకే పార్ధసారధి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పింఛన్లను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

కదిరి, సూర్య వాస్తవం, నవంబర్ 1: కదిరి నియోజకవర్గం తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ముందుగా పెద్దన్నవారిపల్లిలో 80 ఏళ్ల లబ్ధిదారుడు మేడ మల్లయ్య ఇంటికి వెళ్లి కళాకారుల పెన్షన్ ను సీఎం చంద్రబాబు అందజేశారు. ఈ సందర్భంగా పెరాలసిస్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తన భార్యను ఆదుకోవాలని సీఎంని లబ్ధిదారుడు కోరారు. అనంతరం లబ్ధిదారురాలు మేడ రెడ్డమ్మ ఇంటి వద్దకు వెళ్లి ఆమెకు విడో పెన్షన్ ను సీఎం అందజేశారు. ఈ సందర్భంగా తనకు ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు మంజూరు చేయాలని లబ్ధిదారురాలు సీఎంని కోరారు. గ్రామానికి చెందిన బంగారు కుటుంబం కింద ఎంపికైన మేడ మహేశ్వరిని సీఎం కలిశారు. ఈ సందర్భంగా మేడ మహేశ్వరి మాట్లాడుతూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, తమ 3 పిల్లలకు ఉన్నత చదువులు చదివేందుకు సహాయం చేయాలని, తమ తల్లికి గుండె సమస్య ఉందని సహాయం చేయాలని సీఎంకి విన్నవించారు. అనంతరం గ్రామానికి చెందిన బంగారు కుటుంబం కింద ఎంపికైన వ్యవసాయ కూలీ డి.చైతన్యని సీఎం కలిశారు. ఈ సందర్భంగా డి.చైతన్య మాట్లాడుతూ తనకు ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయాలని, తన ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు చదివేందుకు సహాయం చేయాలని సీఎంకి విన్నవించారు. డు గంటల్లోనే పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు.

## మొంథా తుపాను
# రక్షణ చర్యల్లో టీమ్ స్పిరిట్

(మొదటిపేజీ తరువాయి)
సమయంలో ఉభయగోదావరి జిల్లాల్లో పదిరోజుల్లో సాధారణ పరిస్థితి తీసుకొచ్చామని చెప్పారు. ఈసారి మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు అనుభవం ఉన్న అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. వారికి టెక్నాలజీ సపోర్టు ఇచ్చామని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మోడల్స్ ద్వారా తుపానును సమర్థవంతంగా ఎదుర్కొన్నామని వివరించారు. డ్రోన్ సాయంతో బాధితులను గుర్తించి వరదలో కొట్టుకుపోతున్న వారిని కాపాడినట్లు తెలిపారు. 602 డ్రోన్లు ముందుగానే సిద్ధం చేసుకున్నామని, ఎస్‌పిఓ తయారు చేయించి శాటిలైట్లు, డ్రోన్లు, సిసిటివి కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి అలెర్టులు పంపించామని చెప్పారు. ముందస్తు జాగ్రత్తగా కాలువల పూడికలు, అడ్డంకులు తొలగించామని వివరించారు. సిఎస్ నుండి గ్రామస్థాయి వరకూ అందరూ సమన్వయంతో పనిచేశారని సిఎం పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో సమర్థవంతంగా పనిచేసిన వారిని గుర్తించి అభినందనలు తెలిపామని, ఇది వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలోనూ మైకుల ద్వారా ప్రచారం చేశామని, త్వరలో రాజధాని నుండే గ్రామస్థాయి వరకూ హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ విజయానంద్, మంత్రులు అనిత, దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, డోల బాలవీరాంజనేయస్వామి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణ కాలుష్యం అతి ప్రమాదకరం

### పిల్లల్లో ఉబ్బసం చికిత్సపై అవగాహన సదస్సు




**సూర్య వాస్తవం, విజయవాడ, ప్రతినిధి:** "ఆధునిక కాలంలో పర్యావరణ కాలుష్యం, అలర్జీలు, వాతావరణ మార్పులు వంటి కారణాలతో పిల్లల్లో ఉబ్బసం కేసులు పెరుగుతున్నాయి. ఉబ్బసం నియంత్రించగలిగే వ్యాధి. పిల్లల శ్వాసకోశ ఆరోగ్యంపై తల్లితండ్రులకు పూర్తి అవగాహన అవసరం" అని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డా?టి.వి. విజయ్ కుమార్ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డాఎసమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "పిల్లల్లో ఉబ్బసం–చికిత్స" అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉబ్బసానికి దుమ్ము, కాలుష్యం, పొగ, అలర్జీలు, వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, కుటుంబంలో ఆస్తమా లేదా అలర్జీ చరిత్ర ఉండటం. ప్రధాన కారణాలన్నారు. పిల్లల్లో ఉబ్బసం ఉన్నప్పుడు రాత్రివేళల్లో పదే పదే దగ్గు రావడం, ఊపిరి బిగుసుకుపోవడం, శ్వాసలో వీజింగ్ శబ్దం, ఛాతిలో బిగుతుగా అనిపించడం, శారీరక శ్రమ అనంతరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడటం వంటి లక్షణాలు కనబడతాయన్నారు. పిల్లల్లో ఉబ్బసం కలిగించే అలర్జీలను గుర్తించి వాటికి పూర్తిగా దూరంగా ఉంచడం, చలికాలంలో చల్లని గాలికి ఎక్కువుగా గురికాకుండా చూడటంతో చాలావరకు ఉబ్బసం వ్యాధికి గురికాకుండా చేయవచ్చన్నారు. ఉబ్బసం చికిత్సలో ఇన్హాలర్స్ ప్రధాన పాత్ర పాషిస్తాయన్నారు. ఇనేహేలర్లు ఉ బ్బసాన్ని నియంత్రించడమే కాకుండా ఎంతో సురక్షితమైనవి అన్నారు. ఇన్హీలర్లో పలు రకాలున్నాయన్నారు. ఉ బ్బసం అదుపుకు వైద్యులు సూచించిన మేరకు వీటిని సరైన రీతిలో వాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఉబ్బసం కలిగే పిల్లలు వ్యాయామం చేయడం, శారీరక చురుకుదనం కలిగి ఉండటం, మంచి పౌష్టికాహారం తీసుకోవడం, సరైన నిద్ర కలిగి ఉండటం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ఎంతో అవసరం అన్నారు. ఉబ్బసం నియంత్రించగలిగే వ్యాధి అని, సరైన అవగాహన, నిరంతర వైద్య పర్యవేక్షణ, ఇనోలర్ల వినియోగం, అలర్జీకు దూరంగా ఉంచడం చేయగలిగితే పిల్లలు పూర్తి ఆరోగ్యంగా జీవించగలరని ఆయన అన్నారు. సదస్సులో పలువురు అడిగిన ప్రశ్నలకు ఆయన సందేహ నివృత్తి చేసారు.

# నేడు ఎల్‌విఎం 3-ఎం5 ప్రయోగం

**సూళ్లూరుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 1:** షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ఎల్‌విఎం3- ఎం5 రాకెట్ ద్వారా సిఎంఎస్–03 సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు రంగం సిద్ధమైంది. ఎంఆర్‌ఆర్ సమావేశం నిర్వహించి ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) చైర్మన్ ఈఎస్.పద్మ కుమార్ బృందానికి అప్పగించారు. ఆయన ఆధ్వర్యంలో లాంచ్ రిహాల్సర్స్ నిర్వహించి శనివారం సాయంత్రం 5.26 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించారు. ఇది 24 గంటలు కొనసాగిన తరువాత ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు 4400 కిలోల బరువు కలిగిన సిఎంఎస్–03 కమ్యూనికేషన్ ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం ప్రారంభమైన అనంతరం 16.09 నిమిషాల్లో నిర్దేశించిన కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనున్నారు.

# పలాసలో ఘోరం

(మొదటిపేజీ తరువాయి)
శవపంచనామా అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు, సదుపాయాలు లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని యాత్రికులు తెలిపారు. విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్‌జెట్టి పలాస ప్రభుత్వాస్పత్రిని సందర్శించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గౌతు శిరీష, విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కెవి.మహేశ్వరరెడ్డి, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మాజీ మంత్రి, వైసిపి నాయకులు డాక్టర్ సిదిరి అప్పలరాజు



సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం వివిధ ఆస్పత్రులకు పంపారు. మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాసు పలాస ప్రభుత్వాస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.

**ఇంతమంది వస్తారని ఊహించలేదు : ధర్మకర్త**

ఇంతమంది వస్తారని ఊహించలేదు. ప్రతిరోజూ మూడు నుంచి ఐదు వేల మంది యాత్రికులు దర్శనానికి వస్తుంటారు. ఒక్కసారిగా అంతమంది రావడంతో పరిస్థితి అదుపు తప్పింది.-

**హరిముకుంద పండా, ఆలయ ధర్మకర్త**

**మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా**

ఆలయంలో తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రకటించగా, కేంద్ర ప్రభుత్వం రూ.రెండు లక్షలు ప్రకటించింది. గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.మూడు లక్షలు చొప్పున, కేంద్ర ప్రభుత్వం రూ.50 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాయి.

**బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : చంద్రబాబు**

కాశీబుగ్గ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**విచారణకు కలెక్టర్ ఆదేశం**

ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి తక్షణమే నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్‌కర్ ఆదేశించారు. ఇందుకుగానూ టెక్కలి ఆర్‌డిఓ ఎం.కృష్ణమూర్తి, ఎఎస్‌పి కెవి.రమణ, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ తో విచారణ బృందాన్ని నియమించారు.

**నిర్వాహకుల వైఫల్యమే కారణం : మంత్రి లోకేష్**

తొక్కిసలాట ఘటన నేపథ్యంలో పలాస ఆస్పత్రికి చేరుకున్న మంత్రి లోకేష్ సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడి నిర్మాణంలో లోపాలు, నిర్వాహకుల వైఫల్యమే ఈ ఘటనకు కారణమని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతో పాటు మట్టి ఖర్చుల కింద తక్షణ సహాయంగా పది వేల రూపాయల చొప్పున సాయం పరిహారం అందిస్తామన్నారు. మృతుల్లో ముగ్గురు టిడిపి సభ్యులున్నారని, పార్టీ తరపున రూ.5 లక్షల చొప్పున సాయం అందనుందని తెలిపారు.

**గవర్నర్ తీవ్ర దిగ్భ్రాంతి**

కాశీబుగ్గ ఘటన పట్ల గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**నిర్లక్ష్యంతో ప్రాణాలు తీస్తున్నారు : మాజీ సిఎం వైఎస్ జగన్**

తొక్కిసలాట ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ సిఎం వైఎస్ జగన్ తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. సహాయక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పార్టీ నాయకత్వానికి సూచించారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి తొక్కిసలాటలో ఆరుగురు, సింహాచలంలో గోడ కూలి ఏడుగురు మరణించారని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు వరుసగా జరుగుతున్నా ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు.

## 17 నుంచి తిరుచానూరు
# పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### జేఈవో వి.వీరబ్రహ్మం - వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలి



**తిరుచానూరు, సూర్యవాస్తవం:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పండుగ వాతావరణం తరహాలో ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జేఈవో శ్రీ వీ. వీరబ్రహ్మం అధికారులకు సూచించారు. తిరుపతి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి ఉన్నతాధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, భక్తుల రద్దీని ముందస్తుగా అంచనావేసుకుని అందుకుతగ్గట్లు వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శాఖలవారీగా అనుమతులు పెండింగ్ లో ఉంటే వెంటనే అప్రోవల్ తీసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. అమ్మవారి గరుడ వాహన సేవ, గజ వాహన సేవ, పంచమి తీర్థం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందని, భక్తుల రద్దీకి తగ్గట్లు అన్నప్రసాదాలు, క్యూ లైన్లు, సెక్యూరిటీ, పద్మసరోవరంకు ప్రవేశం, నిష్క్రమణ, మెడికల్, పారిశుద్ధ్యం పనులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తిరుమలలో విద్యుద్దీపాలంకారాలు, ఫలపుష్ప ప్రదర్శన ఏవిధముగాన్కైతే భక్తులను ఆకట్టుకున్నాయో అదేరీతిలో తిరుచానూరులో ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ , గార్డెన్ విభాగాధికారులను ఆదేశించారు. తిరుపతి, తిరుచానూరు పరిసర ప్రాంతాలు పారిశుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 16 అంకురార్పణ నుండి పంచమి తీర్థం వరకు అధికారులు రాజీపడకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చలువ పందిళ్లు, రంగోలీలు, పిఏ సిస్టమ్, ఎల్‌ఇడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాబృందాల ప్రదర్శనలు ఉండాలన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదాలు అందించేలా నవజీవన్, తోళప్ప గార్డెన్స్, పూడీ, హైస్కూల్ ప్రాంతాలలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమి తీర్థం రోజున అలిపిరి నుండి తిరుచానూరు వరకు పడి ఊరేగింపులో భక్తులకు ముందస్తుగా సమాచారం తెలిసేలా ప్రకటనలు ఇవ్వాలని, భక్తులకు తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య సేవలు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన శ్రీవారి సేవకులను సమీకరించుకోవాలన్నారు. ఎస్వీబీసీ ద్వారా బ్రహ్మోత్సవాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలను అందించాలన్నారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించిన జేఈవో అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఘనంగా సినిమాటిక్ ఎక్స్ పో 2025

## ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు



హాలీవుడ్ టు టాలీవుడ్ అనే కాన్సెప్ట్ తో సినిమాలో సాంకేతికత, సృజనాత్మకత, కొత్త ఆవిష్కరణలను పరిచయం చేయడానికి సినిమాటికా ఎక్స్పో ద్వారా ప్రముఖ సినిమాటోగ్రాఫర్ పి.జి విందా ముందుకొచ్చారు. అదే దిశలో సినిమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదికగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ %నXజజ%లో " సినిమాటికా ఎక్స్పో 2025" మొదటి రోజు ప్రాంభండంగా జరిగింది. 'సినిక క్రియేటర్స్ కౌన్సిల్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, %Xఅనఋజీశీఎ% సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హీరో తేజ సజ్జ , సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, నిర్మాత దిల్ రాజు, ప్రొడ్యూసర్ కౌన్సిల్ మెంబర్ దామోధర్ తదితరలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ.. సినిమాటికా ఎక్స్పో 2025 కార్యక్రమానికి వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. నరసింహా మహావతార్ సినిమా ఎంత అద్భుతం క్రియేట్ చేసిందో చెప్పారు. ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇండియాజాయ్ సహకారంతో సినిమాటికా ఎక్స్ పో కార్యక్రమం ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జరగడం సంతోషం అన్నారు. క్రియేటర్స్, యాక్టర్స్, గేమర్స్, ఇన్విస్టేర్లు అందరూ ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు టెక్నాలజీ ఎంతగానో పెరిగిపోయిందన్నారు. మొదటి ఆధార్ కార్డు వచ్చినప్పుడు విషయాలను పంచుకున్నారు. హైదరాబాద్ ఇప్పుడు గ్లోబల్ హబ్ గా మారిపోయిందన్నారు. ఇరానీ చాయ్ హెూటల్ నుంచి ఫైవ్ స్టార్ హెూటల్ వరకు అన్ని సౌఖర్యాలు ఉన్నాయన్నారు. అలాగే క్రియేటివిటికి సంబంధించిన అన్ని అంశాలు హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. నేర్చుకోవాలి అనుకునే వారికి మల్టీమీడియా, వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ అన్ని విషయాల్లో హైదరాబాద్ దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఇండియాలో 25 శాతం విఎఫ్ఎక్స్ హైదరాబాద్ లో రెడీ అవుతుందని చెప్పారు. సిటీలో మొత్తం 400 వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఉన్నాయని తెలిపారు. అలాగే 200 పైగా ఏవీజీసీ స్టూడియోలను ఓటీటీ, గేమింగ్, ఫిల్మ్ కోసం క్రియేట్ చేసినట్లు చెప్పారు. అలాగే ఏఐ కి సంబంధించిన కంపెనీలను నెలకొల్పినట్లు చెప్పారు. 25 దేశాల్లో 30 వేల మంది క్రియేటర్లను 500 కంపెనీలను నెలకొల్పిన ఇండియా జాయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మూవీ ఫీల్డ్ కు వచ్చే చాలా మందికి ఈ వేదిక ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న హీరో తేజ సజ్జ మాట్లాడారు. ప్రస్తుతం సినిమాలో వీఎఫ్ఎక్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ వేదిక ద్వారా కొత్త సాంకేతిక నిపుణులు, క్రియేటర్స్ పరిశ్రమకు వస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలను తలపించేలా ఇండియన్ సినిమా రూపోందు తున్నాయని, ఇకపై హాలీవుడ్ టెక్నిషన్స్ కూడా హైదరాబాద్ వైపు చూసేలా ఒక ప్రయత్నం మొదలు పెట్టడం, దానికి సినిమాటికా ఎక్స్ పో ముందుకు తీసుకెళ్లడం సంతోషంగా ఉందన్నారు. చాలా సినిమాలు వీఎఫ్ ఎక్స్ మన హైదరాబాద్ లో జరుగు తున్నాయని ఇకపై అన్ని సినిమాలు ఇక్కడే వీఎఫ్ఎక్స్ జరిగేందుకు ఈ వేదిక కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రొత్సహించడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి థ్యాంక్స్ చెప్పారు. ఈ సంవత్సరం From Hollywood to Hyderabad: Building the Global Gateway of Cinema అనే థీమ్ తో ముందుకెళ్తున్నట్లు పి.జి విందా తెలిపారు.

ఇది కేవలం నినాదం కాదు, భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టాలనే ప్రయత్నం అని చెప్పారు. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, కల్చర్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు వెళ్తుందని పి.జి విందా చెప్పారు. ఈ కార్యక్రమానికి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం గొప్ప ప్రోత్సాహం అందించిందన్నారు.



# కొత్త ఛాంపియన్ ఎవరో..?

## నేడు భారత్ ఐ దక్షిణాఫ్రికా మధ్య టైటిల్ పోరు

## మధ్యాహ్నం 3.00గం.లకు




**నవీ ముంబయి:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ కొత్త ఛాంపియన్ ఎవరో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది. వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడడం ఇదే తొలిసారి. భారత మహిళలజట్టు రెండుసార్లు (2005, 2017లో) ఫైనల్‌కు చేరినా.. టైటిల్‌ను ముద్దాడలేకపోయింది. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరిన టీమిండియా టైటిల్ కొట్టాలని కోట్లాది అభిమానులు కోరుకుంటున్నారు. రెండు సార్లు ఆఖరి మెట్టుపై తడబడిన భారత్ ఈసారి ఎలాగైనా కప్‌ను ఒడిసిపట్టాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు దక్షిణాఫ్రికా మహిళలజట్టు కూడా తొలిసారి టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచింది. దీంతో తొలిసారి ప్రపంచ కప్‌లో సరికొత్త అధ్యాయానికి ఈ రెండు జట్లు అమీతుమీ తేల్చుకో నున్నాయి. దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లను సెమీస్‌లో చిత్తుచేసి ఈ రెండుజట్లు ఫైనల్‌కు చేరడం గమనార్హం. దీంతో ఈసారి కొత్త ఛాంపియన్‌ను మనం చూడనున్నాం. ఆ 'కొత్త విజేత ఎవరు?' అని యావత్ క్రీడాభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. భారత్, దక్షిణాఫ్రికాల మధ్య ఆదివారం ముంబయి లోని డివై పాటిల్ స్టేడియంలో టైటిల్ పోరు జరగనుండగా.. ఇరుజట్లలో ఎవరు గెలిచినా చరిత్ర సృష్టించడం ఖాయం. ఈ రెండు జట్ల మధ్య 34 వన్డేలు జరగ్గా.. 20 విజయాలతో భారత్ పైచేయి సాధించింది. ఆరు వన్డే ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో భారత్ మూడు విజయాలు సాధించింది. కానీ, దక్షిణాఫ్రికా గత మూడు మ్యాచ్‌ల్లో భారత్‌ను ఓడించడం గమనార్హం. 2017 తర్వాత ఈ గ్లోబల్ ఈవెంట్‌లో భారత్ చేతిలో ఓడిపోని ఏకైక జట్టు దక్షిణాఫ్రికా మాత్రమే. ప్రపంచ కప్ చరిత్రలో ఆస్ట్రేలియా(ఎనిమిది), న్యూజిలాండ్(ఐదు) మాత్రమే ఇంతకు ముందు కంటే ఎక్కువ సార్లు వరుస మ్యాచుల్లో భారత్‌ను ఓడించాయి. కాబట్టి భారత జట్టు ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో వరుసగా మూడు సార్లు ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.

స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్ ప్రీత్, రిచా ఘోష్, అమన్‌జోత్, స్నే రాణా, దీప్తి శర్మ.. బ్యాటింగ్ లైనప్ దుర్భేద్యంగా ఉంది. ఓపెనర్ ప్రతిక రావల్ స్థానంలో వరల్డ్‌కప్‌లోకి అనూహ్యంగా వచ్చిన షెఫాలీ వర్మ సెమీస్‌లో నిరాశపరిచింది. ఫైనల్లో ఆమె బ్యాట్‌నుంచి పరుగులు ధారాళంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆఖర్లో రిచా ఘోష్ మెరిస్తే తిరుగుండదు. అయితే, దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎటాక్‌ను భారత బ్యాట ర్లు పంచుకుంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించడం తేలికవుతుంది. ఫైనల్‌కు ఐదుగురు ప్రధాన బౌలర్లా.. అదనంగా బౌలర్‌ను తీసుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

### పొంచివున్న వర్షం ముప్పు?

ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. మ్యాచ్ జరిగే సమయంలో వరుణుడు అంతరాయం కలిగించే అవకాశమున్నట్లు ఇక్కడి వాతావరణ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. దాంతో 50 ఓవర్ల మ్యాచ్‌పై సందేహాలు నెలకొన్నాయి. ప్రపంచకప్ ట్రోఫీ నిరీక్షణకు తెరదించేందుకు ఎదురుచూస్తున్న భారత్, దక్షిణాఫ్రికా జట్లకు వర్షం షాకిచ్చేలా ఉంది. ఇప్పటికే లీగ్ దశ మ్యాచ్‌లకు పలు దఫాలు అంత రాయం కలిగించి.. కొన్ని మ్యాచ్‌లను రద్దయ్యాయి. ముంబయిలో ఫైనల్ జరిగేరోజు 25 శాతం వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. రాత్రి 8 గంటల వరకూ కూడా వర్ష సూచన 20 శాతంగా ఉందని, ఒకవేళ వర్షం కారణంగా కనీసం 20 ఓవర్ల ఆట కూడా సాధ్యం కానిపక్షంలో రిజర్వ్ డే రోజు(సోమవారం)న ఫైనల్ ఆడిస్తారు.

### ఫైనల్‌కు రిజర్వ్ డే

వర్షం కారణంగా ఆటకు అంతరాయం ఏర్పడితే.. ఓవర్లను కుదిస్తారు. అప్పటికీ కూడా ఆట సాధ్యపడ కుంటే రిజర్వ్ డేన 50 ఓవర్ల మ్యాచ్ నిర్వహిస్తారు. తొలిరోజు మ్యాచ్ ఎక్కడ నిలిస్తే అక్కడ నుంచి మరుసటి రోజు ఆట కొనసాగనుంది. రిజర్వ్ డేన కూడా వర్షం పడితే కనీసం 20 ఓవర్లకు కేటాయించి ఫలితం రాబడుతారు. ఒకవేళ రిజర్వ్ డేన కూడా వర్షం పడి ఆట సాధ్యపడకుంటే.. ఇరుజట్లను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు.

### జట్లు(అంచనా)..

ఇండియా మహిళలు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), షెఫాలీ, మంధాన, రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోస్ (వికెట్ కీపర్), అమన్‌జ్యోత్, క్రాంతి గాడ్, శ్రీచరణి, రేణుకా సింగ్, రాధా/స్నేరాణా.

దక్షిణాఫ్రికా మహిళలు: వోల్వార్డ్(కెప్టెన్), బ్రిట్స్, బోట్చ్, లూస్, కాప్, జోఫ్తా(వికెట్ కీపర్), డెర్క్సెన్, ట్రయాన్, డి-క్లెర్క్, ఖాకా, మ్లాబా.

### సింగర్ సునిధి చౌహాన్ ప్రదర్శన

మహిళల వన్డే ప్రపంచకప్‌కు ముందు పాప్ సింగర్ సునిధి చౌహాన్ ప్రదర్శన ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం ఇప్పటికే పూర్తయ్యాయి. సునిధి చౌహాన్ పాటలతో, అద్భుతమైన లేజర్ షో కూడా ఏర్పాటు చేశారు. ఇక 350 డ్రోన్‌లతో ప్రదర్శన కూడా ఉండనుంది.

# ముఖ్యమంత్రి పర్యటన చిత్రాలు

















## సంపాదకీయం

# టాలీవుడ్ లో రివ్యూ మాఫియా

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. కొన్ని నెలల పాటు కష్టపడిన సినిమాకు.. ఎవరో ఎక్కడో కూర్చొని.. దానికి నెగటివ్ లేబుల్ అంటించేసి.. ఇంటర్నెట్, వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్ చేసి.. సినిమాని కిల్ చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయ్. కే-ర్యాంప్ మూవీ ప్రొడ్యూసర్ రాజేశ్ దండా.. తన కే-ర్యాంప్ మూవీపై.. ఓ వర్గం ఫేక్ ప్రచారం చేస్తోందని.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వెబ్‌సైట్‌ని ఉద్దేశించి.. స్టేజీ మీదే ఆగ్రహంతో ఊగిపోయారు. సినిమాని తొక్కాలని చూస్తున్నారని.. ఇలాంటోళ్లని నడిరోడ్డు మీద ఉరి తీయాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మిత్రమండలి మూవీ నిర్మాత బన్నీవాసు. ఇటీవలే.. మిత్రమండలి మూవీ ఈవెంట్‌లో నిర్మాత బన్నీ వాసు చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి. తనని తొక్కాలని చూస్తున్నారని.. వాళ్లెవరూ తన వెంట్రుక కూడా పీకలేరని వార్నింగ్ ఇచ్చారు. ఒక సినిమాని తొక్కేస్తే.. ఇంకో సినిమా ఆడుతుందనే భ్రమలు పనికిరావన్నారు. నాగవంశీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్. ఆ మధ్య ప్రొడ్యూసర్ నాగవంశీ కూడా ఈ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్ అయ్యారు. ఈ రివ్యూలే.. సినిమా సక్సెస్, ఫెయిల్యూర్‌ని డిసైడ్ చేస్తున్నాయన్నారు. చివరికి.. బుక్ మై షో యాప్‌లో లైకులకు కూడా డబ్బులిస్తున్నామన్నారు. యూట్యూబ్‌లో ట్రైలర్లకు వ్యూస్ పెంచుతున్నామన్నారు. కొందరు రివ్యూయర్లని ఉద్దేశిస్తూ.. తన సినిమాకు ప్రమోషన్ చేయొద్దని, రివ్యూలు రాయొద్దని కోరారు. అప్పట్లో.. నాగవంశీ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయ్. సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్. ఈ మధ్యకాలంలోనే.. ఓ యూట్యూబ్ రివ్యూయర్.. తమ సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్ చేశాడని.. వర్జిన్ బాయ్స్ మూవీ ప్రొడ్యూసర్ రాజా దారపునేని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రేక్షకులు ఇలాంటి రివ్యూలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అప్పట్లో.. ఈ వ్యవహారం కూడా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇలా.. ఈ ఏడాదిలో.. ఈ రివ్యూల టాపిక్.. ఫిల్మ్ ఇండస్ట్రీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా.. చిన్న సినిమాలు, కాస్త ఎక్కువ బడ్జెట్‌తో తీసిన సినిమాల విషయంలోనే ఇలా జరుగుతోంది. సినిమా రిలీజైన మొదటి రోజే వచ్చే రివ్యూలు, సోషల్ మీడియా, యూట్యూబర్లు, వెబ్ సైట్ రివ్యూలు.. ఆడియెన్స్‌ని బాగా ప్రభావితం చేస్తున్నాయనే ఆందోళన నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. మంచి రివ్యూలు వస్తే.. మౌత్ టాక్ త్వరగా వ్యాపించి.. సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో.. నెగటివ్ రివ్యూలు వస్తే.. దాని ఎఫెక్ట్ భారీగా ఉంటుందని నిర్మాతలు చెబుతున్నారు. అది.. కలెక్షన్లను భారీగా దెబ్బతీసి, సినిమా ఫ్లాప్ అయి.. తామెంతో నష్టపోతున్నామని చెబుతున్నారు నిర్మాతలు. దీనిని అదునుగా చేసుకొని.. ఇండస్ట్రీలోనే కొందరు తమ సినిమాలను తొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని.. చిన్న నిర్మాతలు బహిరంగంగానే వేదికలపై తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. దాంతో.. ఈ వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారిపోయింది. ముఖ్యంగా కొన్ని వెబ్‌సైట్‌లు, యూట్యూబ్ ఛానెళ్లు.. సినిమాకు అనుకూలమైన రేటింగ్, రివ్యూ ఇచ్చేందుకు.. నిర్మాతల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. డిమాండ్ చేసినంత ఇవ్వకపోతే.. కావాలనే నెగటివ్ రివ్యూలు ఇస్తున్నారని తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. ఇంకొందరు రివ్యూయర్లు.. సినిమా చూడకుండానే, పబ్లిసిటీ కోసం అతి చేసి.. తప్పుడు సమాచారం, అనవసరమైన విమర్శలతో రివ్యూలు ఇస్తున్నారని.. ఇది ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎంతో నష్టం కలిగిస్తోందని.. నిర్మాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వెబ్ సైట్లు.. కేవలం చిన్న సినిమాలపైనే దృష్టి పెట్టి, పెద్ద సినిమాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని.. దీని వల్ల తమకెంతో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. డబ్బు కోసం పాజిటివ్ రివ్యూలు ఇచ్చేందుకు, ఇవ్వకపోతే.. నెగటివ్ రివ్యూలతో సినిమా వసూళ్లను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిని.. రివ్యూ మాఫియాగా చెబుతున్నారు. బెదిరించి.. తమను బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై కొందరు నిర్మాతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఏదేమైనా.. కొత్తగా రిలీజయ్యే సినిమా చూడాలా? వద్దా? అనే ఊగిసలాడే ఓ వర్గం ప్రేక్షకులపై మాత్రం.. ఈ రివ్యూల ఇంపాక్ట్ గట్టిగానే ఉందనేది మాత్రం వాస్తవం. అందువల్లే.. తాము నష్టపోతున్నామని చిన్న నిర్మాతలు ఇంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది.ఓ సినిమా హిట్ అవ్వాలన్నా.. ఫట్ అవ్వాలన్నా.. దానిని డిసైడ్ చేసేది.. పబ్లిక్ టాకే. అయితే.. ఇప్పుడు రివ్యూలు కూడా సినిమా ఫ్యూచర్‌ని డిసైడ్ చేస్తుండటమే ఇండస్ట్రీపై ఎఫెక్ట్ పడుతుందోనే చర్చ జరుగుతోంది. వెబ్‌సైట్స్, మీమ్స్, ట్రోల్స్, హ్యాష్ ట్యాగ్స్.. ఇలా ప్రతీది.. సినిమా రిజల్ట్‌పై ఎంతో కొంత ఇంపాక్ట్ చూపుతున్నాయ్. వాస్తవానికి.. ఒకప్పటితో పోలిస్తే.. ఆరేడు ఏళ్ల నుంచే.. ఈ రివ్యూ ట్రెండ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో.. సినిమా రివ్యూలు అంటే.. జస్ట్ ఓవర్సీస్ మార్కెట్ వరకే పరిమితమయ్యేవి. కానీ.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో.. మూవీ రివ్యూలు, వెబ్‌సైట్లు, ట్రోలింగ్స్, మీమ్స్.. ఇలా అన్నీ ఓ మాఫియాలా క్రియేట్ చేయబడ్డాయి. కొత్తగా వచ్చిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ రివ్యూయర్లు, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్, మీమ్ పేజీలు.. ఇలా అంతా బ్లాక్ మెయిల్ చేసేదాకా వచ్చాయ్ పరిస్థితులు. వీళ్లలో.. కొందరిపై.. ఒకరిద్దరు నిర్మాతలు పోలీసు కేసులు కూడా పెట్టారు. అయోమయానికి గురిచేస్తున్న పీఆర్ టీమ్‌లు. నిజం చెప్పాలంటే.. ఇండస్ట్రీలో పక్క సినిమాలను తొక్కేసేందుకు ప్రయత్నిస్తున్నారనే అపవాదు ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ప్రతివారం 4 నుంచి 6 సినిమాలు రిలీజవుతుంటాయ్. కొందరు ప్రొడ్యూసర్లు, హీరోలు.. తమ సొంత డిజిటల్ పీఆర్ సిస్టమ్‌తో.. ట్రైలర్లకు నెగటివ్ కామెంట్లు, డిస్ లైక్స్ లో రేటింగ్స్, బుక్ మై షో యాప్‌లో లైక్స్, రేటింగ్స్, ట్విట్టర్ హ్యాండిల్స్ ద్వారా నెగటివ్ క్యాంపెయిన్, పెయిడ్ హ్యాష్ ట్యాగ్స్ ట్రెండింగ్ లాంటివాటన్నింటికి.. డబ్బులిచ్చి మరీ పక్క సినిమాని తొక్కడం.. ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలో కామన్ అయిపోయిందనే చర్చ జరుగుతోంది. ఇంతేకాదు.. కొందరైతే ఫేక్ కలెక్షన్ పోస్టర్లు కూడా వేసి.. హీరో ఫ్యాన్స్‌ని, ప్రొడ్యూసర్లని, మూవీ టీమ్‌ని.. అయోమయానికి గురిచేస్తున్నారు. ఇదంతా.. కొన్ని పీఆర్ టీమ్‌లు ఆడుతున్న గేమే ఇదంతా అనే టాక్ వినిపిస్తోంది. కావాలనే.. ఇదంతా చేయిస్తున్నారని ప్రొడ్యూసర్లు అంటున్నారు. తమ సినిమాతో పాటు ఒకేవారం రిలీజయ్యే సినిమాని.. రేసులో లేకుండా చేసేందుకు.. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ఓ వెబ్‌సైట్‌లో.. సినిమా యాడ్ డిస్ ప్లే కావాలంటే.. 60 వేలు అని, సినిమా ప్రమోషన్ ఆర్టికల్ రాస్తే 20 వేలు అని, ప్రీమియర్ షోలకు వెళ్లి.. స్పెషల్ రివ్యూ రాస్తే.. లక్ష దాకా సమర్పించుకోవాలని చెబుతున్నారు నిర్మాతలు. సోషల్ మీడియాలో సినిమా రివ్యూ పోస్ట్ చేసేందుకు కూడా 25 వేలు తీసుకుంటున్నారట. ఫస్ట్ హాఫ్ రివ్యూకు 20 వేలు, సెకండాఫ్ రివ్యూ కాస్త ఆలస్యంగా ఇచ్చేందుకు 30 వేలు ఇస్తున్నారట. ఇవన్నీ కాకుండా.. ఆ వెబ్‌సైట్ యాజమాన్యానికి.. సినిమా నిర్మాత లక్ష రూపాయల కవర్ పంపించాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. అయితే.. ప్రొడ్యూసర్లు కూడా ఈ ట్రెండ్‌ని ఎంకరేజ్ చేస్తున్నారు. రివ్యూలు చెప్పేవాళ్లు, రాసేవాళ్లు డిమాండ్ చేసినంత డబ్బులు ఇస్తున్నారు. మూడు రోజుల వరకు రివ్యూలు రాకుండా చూడాలనే ఆలోచన. ప్రతి ప్రొడ్యూసర్ తన సినిమా జనాల్లోకి వెళ్లాలనే ఉద్దేశంతో.. సొంతంగా ఎంతైనా ఖర్చు పెట్టేందుకు వెనుకాడటం లేదు. దీనిని అదునుగా చేసుకొని.. ప్రమోషన్ల పేరిట.. పీఆర్ టీమ్‌లు కూడా విచ్చలవిడిగా ఖర్చు పెట్టిస్తున్నాయనే చర్చ ఉంది. నిర్మాతలు కూడా ఈ విషయంలో ఏమీ ఆలోచించడం లేదు. సొంతంగా నిర్ణయం తీసుకొని.. లక్షలు ఖర్చు పెడుతున్నారు. కానీ.. రిజల్ట్ చూశాక దెబ్బ గట్టిగా పడుతోంది. దాంతో.. ఇబ్బందులు పడుతున్నారు. అయితే.. ఇండస్ట్రీలోని నిర్మాతలంతా.. ఒకే తాటి మీదకు వచ్చి.. ఓ నిర్ణయం తీసుకుంటే.. రివ్యూయర్లను కట్టడి చేయొచ్చంటున్నారు. గతంలో.. 3 రోజుల వరకు రివ్యూలు రాకుండా చూడాలని.. ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించినప్పటికీ.. అది ఇప్పటికీ అమల్లోకి రాలేదు. దాంతో.. కోట్లు ఖర్చు పెట్టి.. ఏళ్లు కష్టపడి ఓ సినిమా తీస్తే.. 3 గంటల సినిమా చూసి.. 3 నిమిషాల్లో రివ్యూ రాసేసి.. సినిమాను చంపేస్తున్నారనే వాదన వినిపిస్తోంది.

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు





**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 1:** దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా డ్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది. 21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ-కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు. ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది. ఫలితంగా మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు 'లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్' పేరుతో ఒక ప్రచార పుస్తకాన్ని సైతం ప్రచురించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు సులభంగా ప్రారంభించదగిన వివిధ వ్యాపార ఆలోచనలు ఇందులో ఉంటాయి. ఇప్పటి వరకు ప్రజలకు 'మన మిత్ర వాట్సప్ సేవలను' అందుబాటులో ఉన్నాయి. ఇందులో మహిళా సంఘాలకు కావాల్సిన వివరాలను పొందుపరుస్తున్నారు. ఇదో కీలకమైన మైలురాయిగా మారనుంది. ఈ వాట్సప్ సేవ ద్వారా, సంఘ సభ్యులు తమ వివరాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకోవచ్చు.

వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక వివరాలు కూడా ఈ 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సభ్యుల్లో విశ్వాసం పెరుగుతుంది. తమ ఆర్థిక స్థితిపై పూర్తి అవగాహన ఉండటం వల్ల, మహిళలు తమ వ్యాపార నిర్ణయాలను మరింత పకడ్బందీగా తీసుకోగలరు.ప్రేరణా సఖి, లీప్ పుస్తకంఒక పథకం విజయం సాధించాలంటే, మార్గదర్శకత్వం, స్ఫూర్తి తప్పనిసరి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండు ప్రత్యేక డాక్యుమెంటేషన్ ప్రక్రియలను చేపట్టింది. ఇందులో విజయం సాధించిన వారి వివరాలు, వారి కేస్ స్టడీని చెప్పనున్నారు. ప్రేరణ సఖి వీటి ద్వారా సంఘాల సభ్యుల్లో అత్యున్నత వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల విజయగాథలను ప్రచురిస్తారు. ఈ విజయగాథలను మిగతా సభ్యులకు చెప్పడం ద్వారా స్ఫూర్తి పొంది, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోగలరు. లీప్ బుక్ ఈ పుస్తకం ద్వారా జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు అందజేస్తారు. ఆడిట్ నివేదికలను ఇందులో నమోదు చేస్తారు. ప్రభుత్వం పథకం అమలు తీరును నిరంతరం పర్యవేక్షించడానికి వీలుంటుంది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డిజిటల్ శిక్షణ, సాంకేతిక పారదర్శకత, ఈ-కామర్స్‌కు అనుగుణంగా బ్రాండింగ్ , సంస్థాగత శిక్షణ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. దీంతో రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రాన్ని మార్చగలదని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# ఇన్‌చార్జీల కోసం కసరత్తు



**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 1:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇక నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులను నియమిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులున్నారు. అయితే గత ఎన్నికల్లో నాడు మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలను నియోజకవర్గాలను మార్చి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అయితే అలాంటి నియోజకవర్గాలకు వెళ్లి 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన నేతలు తమకు ఎన్నికల సమయంలో కేటాయించిన కొత్త నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జగన్ మాట కాదనకుండా కొందరు వెళుతున్నా మనస్ఫూర్తిగా అక్కడ క్యాడర్ తో మమేకం కావడం లేదు. ఈ విషయాలన్నీ వైసీపీ అధినేత దృష్టికి వచ్చినట్లు తెలిసింది. చాలా నియోజకవర్గాల్లో క్యాడర్ కు అందుబాటులో లేకపోవడం, కేవలం తనతో జరిగే సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారని గుర్తించారు. దీంతో క్యాడర్ కూడా అయోమయంలో పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమయింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు యాక్టివ్ గా లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనోళ్లకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండదు. ఎవరో ఒకరికి సీట్లు కేటాయిస్తే పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. . క్యాడర్ కూడా తమకు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కుతుందని భావిస్తేనే యాక్టివ్ గా ఉంటారు. కానీ వారికి ఏ రకమైన హామీ ఇచ్చే నేత చాలా నియోజకవర్గాల్లో లేరు. అందుకే క్యాడర్ కూడా కొంత అయోమయంలో ఉంది. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ నవంబరు నెల తొలి వారంలో పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించారని తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జులను తిరిగి నియమించే ప్రక్రియను ప్రారంభించనున్నారని చెబుతున్నారు. అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయనకు నివేదికలు అందడంతో నేతలు ఇష్టాయిష్టాలను కనుక్కున్న తర్వాత మాత్రమే వారిని ఇన్ ఛార్జులుగా నియమించాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తారన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

## కోటి సంతకాల పోరులో ముస్లిం మైనార్టీలు జగన్‌కు తోడుగా నిలవాలి

- వైఎస్ఆర్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు, అనంతపురం జిల్లా బాకే హాబీబుల్లా



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, నవంబర్ 1:** గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాల్టీ వసతులతో ఒక వైద్య కళాశాల, అధునాతన వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులో తేవాలని జగన్ మెహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్రం అనుమతితో రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను ప్రభుత్వ యాజమాన్యం లోనే వాటిని నడుపుటకు సంకల్పించి దాదాపుగా 7 మెడికల్ కళాశాలలు పూర్తి చేయడం జరిగిందనీ వైఎస్ఆర్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు అనంతపురం జిల్లా బాకే హాబీబుల్లా తెలిపారు. ఆయన మాట్లాడుతూ...మిగిలిన 10 కళాశాలలు వివిధ దశల్లో కట్టడాలు ఉన్న తరుణంలో ప్రస్తుతం ప్రభుత్వంలో వచ్చిన కూటమి ప్రభుత్వం మిగిలిన వాటిని పూర్తి చేసి ప్రభుత్వమే వాటిని నడుపుటకు చేతకాక పిపిపి పద్ధతి ద్వారా అ కళాశాలలను ప్రవేటు వారికి అప్పచెప్పే నిర్ణయం శోచనీయం. ఈ కూటమి ప్రభుత్వ తీసుకొన్న ఈ నిర్ణయం నిలుపుదల చేయాలని మరియు పేద మధ్య తరగతి విద్యార్థులుకు ముఖ్యగా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగేలా వైద్య విద్యా చదువులు పేదలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ యాజమాన్యము ద్వారానే కళాశాలలను నడపాలని రాష్ట్ర గవర్నర్ గారికి విన్నవించే కార్యక్రమం లో జగన్ మెహన్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో అందరితో పాటు ముస్లిం మైనార్టీలు అందరు జగన్ గారికి తోడుగా నిలవాలని కోరుతున్నాము, అదే విధంగా కూటమి ప్రభుత్వం వైద్య విద్యా కళాశాల పి పి పి ద్వారా ప్రైవేట్ వారికీ ఇచ్చే తమ నిర్ణయం వెనక్కు తీసుకోవాలిని పేద విద్యార్థులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

## నేడు కుప్పంలో పసుపులేటి హరిప్రసాద్ పర్యటన



**కుప్పం, సూర్య వాస్తవం, నవంబర్ 1:** రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నేడు కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలంలో పర్యటించనున్నారు. కుప్పం నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఈ మేరకు ఆయన పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గుండ్ల సాగరంలో12బీ30 గంటలకు యామగానిపల్లి,1:30 గంటలకు కనమనపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. అనంతరం కార్యకర్తలు నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతం మరియు సిద్ధాంతాల గురించి, చర్చించనున్నట్లు ఆ పార్టీ కుప్పం నియోజకవర్గ కన్వీనర్, కాణిపాకం దేవస్థానం బోర్డు డైరెక్టర్ డాక్టర్ నరేష్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం వివిధ పదవులలో ఉన్న జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు అనుబంధ సంఘాల సభ్యులు విచ్చేసి పసుపులేటి హరి ప్రసాద్ గారు పర్యటన ను విజయవంతం చేయాలని కోరారు.

## జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్



**రాయచోటి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ శనివారం జీఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ)కడప స్పెషల్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఎస్. నీలమయ్య రిలీవ్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పదవి ఆదర్శ్ రాజేంద్రన్‌కు కేటాయించారు. అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గాలేరు%-%నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు భూసేకరణ, పరిహారం, విస్తరణ పనులను సమర్థవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## టెన్త్ పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి



**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 1:** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించే సెంటర్లలో అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. శనివారం ఆయన మదనపల్లె లోని పదోతరగతి పరీక్షాకేంద్రాలైన జడ్పీ ఉన్నత పాఠశాల, ఉర్దూ మున్సిపల్ హై స్కూల్, బాలికల ఉన్నత పాఠశాల, వివేకానంద మున్సిపల్ హైస్కూల్ తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు.. మార్చి 2026 లో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు వసతులు, డెస్కులు, విద్యుత్, నీటి సౌకర్యం ఫ్యాన్లు, తాగునీటి వసతి తదితర అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. మదనపల్లె పట్టణంలో 18 పరీక్షా కేంద్రాలను గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రభాకర్ రెడ్డి, డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్ రవి, ఏపిఓ ప్రధానోపాధ్యాయులు పఠాన్ మహమ్మద్ ఖాన్, సుబ్బారెడ్డి, షాజహాన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు పెన్షన్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, నవంబర్ 1:** అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగించడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట వైయస్సార్ కాలనీలో పలువురికి ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ పెన్షన్లను స్వయంగా తన చేతుల మీదుగా వివిధ రకాల పెన్షన్ల నగదును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి నెల పెన్షన్లు అందుతున్నాయా అని లబ్ధి దారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. దీనిపై లబ్ధిదారుడు రమేష్ స్పందిస్తూ సచివాలయ ఉద్యోగ సిబ్బంది స్వయంగా వచ్చి ఇంటి వద్దనే పెన్షన్లు అందిస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పలువురు కాలనీవాసులు కలెక్టర్ ని కలిసి డ్రైనేజీ పనులు చేపట్టాలని రోడ్ల వెడల్పు చేసి కాలనీలో నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కాలనీ వాసుల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో297363మంది లబ్ధిదారులకు సుమారు రూ. 124.84కోట్లను ఈరోజు ప్రభుత్వం తరపున అర్హులందరికీ పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం కురుగుంట వైయస్సార్ కాలనీలోని 4157 లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా రూ .24, 22000లను ఈరోజు సాయంత్రం లోగా కాలనీలో ఉన్న లబ్ధిదారుల ఇంటి వద్దకువెళ్లిపూర్తిస్థాయిలో పెన్షన్లను అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ ఎంపీడీవో దివాకర్, రూరల్ తాసిల్దార్ మోహన్ కుమార్ పంచాయితీ సెక్రటరీ సర్దార్ వలి సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

### పేదలకు పెన్షన్ల పండుగ - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** రాష్ట్రంలో పేదలకు పెన్షన్ల పంపిణీతో ఈరోజు పండుగ వాతావరణం నెలకొం దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలోని నల్లమాడ మండ లంలోని చారుపల్లి, బడావాండ్లపల్లి ,రెడ్డిపల్లి, కొత్తపల్లి తండా, వెళ్ళమద్ది, కొండకింద తండా గ్రామాల్లో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశంలోనే అధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పెన్షన్లు రెట్టింపు స్థాయిలో పెంచడంతో ప్రజల మొహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని అన్నారు. గత ఎన్నికల ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిం దని గుర్తు చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో చదివే విద్యార్థికి ఏటా రూ.13000 వేలు , అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా విడతల వారిగా రూ.20 వేలు రైతుల ఖాతాలో జమ,ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ,రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారని తెలిపారు. నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీని అభివృద్ధి పథంలో నడిపి స్తున్నారని కొనియాడారు. అలాంటి మంచిప్రభుత్వాన్ని, పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు ను ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రజ లకు మంచి సుపరిపాలనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వహయాంలో జరిగిన విధ్వంసంవల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రనష్టం జరిగిందని వెల్లడించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర అభివృద్ధిని తన భుజ స్కందా లపై వేసుకొని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, నల్లమాడ మండలం కూటమి పార్టీల నాయకులు టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్, నాయకులు ఎల్ఐసి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి ,రమణ రెడ్డి ,కేశవ రెడ్డి, చిదంబరం రెడ్డి ,బుట్టి నాగభూషణం, రిటైర్డు టీచర్ కనుముక్కల లక్ష్మన్న , శ్రీరాములు ,నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ, మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అరవింద్ బీమార్కెట్ యార్డ్ డైరెక్టర్ మణి కుమారి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ నిశాంత్ కుమార్





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామం రాజీవ్ కాలనీలో శనివారంజరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే వేలిముద్ర తీసుకుని నగదును లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. విభిన్న ప్రతిభావంతుల పింఛను వితంతు పింఛన్ మరియు వృద్ధాప్య పింఛన్ల పంపిణీ స్వయంగా పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి వద్దనే పెన్షన్ అందుతుందా, ఏ రోజు పింఛను అందుతోంది, ఎన్ని గంటల సమయంలో అందుతుంది, వంటి ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.

## బదిలీ అయిన టీచర్లకు సన్మానం

**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 1:** గోరంట్ల మండలంలోని పూల చెట్లపల్లి గ్రామంలో 8 సంవత్సరాలపాటు పనిచేసిన ఉపాధ్యాయురాలు ధర్మతేజకి, లక్ష్మీనారాయణకి మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ అశ్వర్ధ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మదన్ మోహన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులోభాగంగా వండ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఏపీటీఎఫ్ మండలం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. పాలసముద్రం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఏ పి సి పి ఏ జిల్లా ఆర్థిక కార్యదర్శి నీలం అశోక్ మాట్లాడుతూ పంచాయతీలోని పాఠశాలల అభివృద్ధిలో సర్పంచ్ పాత్రను ప్రశంసించి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. హాజరైన ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థుల సమక్షంలో గ్రామ సర్పంచ్ కి, సన్మాన గ్రహీతలకు కుటుంబ సమేతంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి సి పి ఎస్ ఈ ఏ గోరంట్ల మండలం అధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు నాగభూషణ, త్రివిక్రమ్, కృష్ణవేణి, సూర్యనారాయణ రెడ్డి, అశ్విని బాయి, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీపురంలో సంతానం లేని మహిళలకు ఒడి బియ్యం




**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** గుత్తి మండలం శ్రీపురం గ్రామ పంచాయతీలో వెలసిన సుంకులమ్మ గుడి రాములమ్మ అమ్మ సమక్షంలో ప్రతి సంవత్సరం సంతానం కానీ మహిళలకు దాదాపుగా 250 మంది దాకా సాంప్రదాయ బద్ధం గా ఒడిబియ్యము పోయడం జరుగుతుంది. ఈ ఒడి బియ్యం కార్యక్రమం ప్రతి సంవత్సరం కార్తీక మాసం రెండో వారంలో జరుగుతుంది ఈ అమ్మవారి ఒడి బి య్యం కార్యక్రమానికి అయ్యే ఖర్చు సుంకులమ్మ అక్కదేవతల గుడి సౌజన్యంలోనే వచ్చిన భక్తాదులకి సంతానం లేని వారికి ఒక చీర జాకెట్టు ఒడి బియ్యం మన ఇంట్లో మన అక్క చెల్లెమ్మలకు ఎలా ఒ డిబియ్యం పోస్తామో అదేవిధంగా ఇక్కడ అమ్మ సన్నిధిలో సంతానం లేని వారికి ఒడి బియ్యం పోయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఒడిబియ్యం పోసుకోవడానికి అనంతపురం జిల్లాలోని నలుమూలల నుంచి అదేవిధంగా కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున మహిళలు వారి బంధువులు కలిసి రావడం జరుగుతుంది. ఇక్కడ ఒడి బియ్యం పోసుకున్న వారికి సంతానం కలిగిన మహిళలు చాలామంది ఉన్నారు. దాదాపుగా 150 నుంచి 180 మంది మహిళలకు సంతానం కలిగినట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు ఇక్కడ వచ్చిన వారు కూడా చెబుతున్నారు. గత సంవత్సరంలో 230 మంది మహిళలకు ఒడి బియ్యం పోయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 220 మం దికి ఒడి బియ్యం పోయడం జరిగింది అనంతపురం మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తాదులకు అన్నదానం కల్పించడం జరిగింది. అన్నదాన అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని అదేవిధంగా గ్రామంలోనే ప్రజలం దరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఒడిబియ్యం కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం పూర్తిగా రాములమ్మ అమ్మ సమక్షంలోనే జరుగుతుంది.

## అవినీతి మచ్చలేని అనంతపై
# అసత్య ప్రచారాలా?

- మీ దౌర్జన్యాలు, ఆక్రమణలు నిజం కాదా
- మీ స్క్రిప్ట్ రైటర్ ఇస్తున్నది నిజమో కాదో వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు
- ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై మేయర్ విమర్శలు




**అనంతపురం సిటీ, సూర్య వాస్తవం, నవంబర్ 1:** అనంతపురం జిల్లాలోనే అవినీతి మచ్చలేని అనంత వెంకటరామిరెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలతోనే కాలం గడుపుతున్నారని విమర్శించారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కబ్జాలు,దౌర్జన్యాలు,అక్రమ మద్యం అమ్మకాలు అధికమయ్యాయని వారి పార్టీ నేతలే కాకుండా ప్రధాన పత్రికలలో ప్రచురితమయ్యాయని ఇదే అంశాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశంలో ప్రస్తావించారన్నారు. వీటిపై సమాధానం చెప్పలేక అనంత వెంకటరామిరెడ్డికి 450 ఎకరాలు ఉన్నాయంటూ డైవర్ట్ పాలిటిక్స్‌ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్నారని విమర్శించారు.తమ కుటుంబానికి అనంత వెంకటరామిరెడ్డి కుటుంబాలకు 3 తరాల సన్నిహిత సంబంధాలు ఉన్న దృష్ట్యా అన్ని విషయాలు తనకు తెలుసునని అనంత వెంకటరామిరెడ్డి కుటుంబానికి వారి తండ్రి నుండి వచ్చిన 86 ఎకరాల భూమి తప్పా మిగిలినది ఏదైనా ఉంటే నీవే తీసుకోవచ్చని సవాల్ విసిరారు. అదే విదంగా మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని చేతనైతే విచారణ జరిపించాలని సూచించారు. మీ స్క్రిప్ట్ రైటర్ ఇస్తున్నది నిజమో కాదో చూసుకోకుండా పదే పదే అసత్య ప్రచారాలు చేస్తుంటే మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. 16 నెలల మీ పాలనలో నగరంలో మీరు చేస్తున్న కబ్జాలు ప్రజలు గమనిస్తున్నారని, చివరకు పటాకులు అమ్ముకునే వారి నుండి కూడా మామూళ్లు వసూలు చేశారన్న చర్చ నగరంలో నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. మీరు అసత్య ప్రచారాలతో ఎదురు దాడి చేస్తే ఎవరూ బయపడరని మీ అవినీతి, దౌర్జన్యాలను ప్రశ్నిస్తునే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,ఇషాక్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన



**నంబుల పూలకుంట, సూర్య వాస్తవం, నవంబర్ 1:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్.పి. కుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్లోరోసిస్ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్స్ జి.ఆంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించారు. ఉమ్మడి జిల్లాలో ఫ్లోరోసిస్ బాధితులకు, చేతి కర్రలు,వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందిస్తారని తెలియజేశారు. ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు ఫ్లోరోసిస్పై అవగాహన కల్పించ వలెనని తెలియజేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, క్షేత్రస్థాయికి వెళ్లి, ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించి, ఆరోగ్య విద్య అందించాలని తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు మల్టీవిటమిన్ మాత్రలతో పాటు ఆహారపు అలవాట్ల గురించి తెలియజేయాలని పేర్కొన్నారు. వాటర్ శాంపిల్ సేకరణ చేసి అవసరం ఉన్నవారికి పరికరాల పంపిణీ చేయాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థూల స్థాయిలో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు ప్రైమరీ స్కూల్ పిల్లలతో ఫ్లోరోసిస్ డెంటల్ స్క్రీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ వర్ధన్ , హెల్త్ సూపర్వైజర్లు, భువనేశ్వరి ఫార్మసిస్ట్ ప్రకాష్ ఆరోగ్య సిబ్బంది శంకరమ్మ,, దేవి, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లెలో టైలర్ ఆత్మహత్య



**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 1:** మదనపల్లెలో టైలర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శనివారం రాత్రి కలకలం రేపింది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు.. స్థానిక ప్రశాంత్ నగర్ రెండవ క్రాస్ లో కాపురం ఉంటున్న టైలర్ వెంకటరమణ (58) తను వుంటున్న ఇంటిలోనే ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. కుటుంబీకులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.. కాగా ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

# మదనపల్లెలో రైతు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 1:** కుటుంబ సమస్యలతో రైతు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. చిలకవారిపల్లికి చెందిన చిదనిగేపల్లి రమణయ్య కొంతకాలంగా కుటుంబ సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

## పేదలకు వరం 'ఎన్టీఆర్ భరోసా'



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకమని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, తెదేపా మండల నాయకుడు కల్లూరి రామ్మోహన్ రెడ్డి (బాబు రెడ్డి) అన్నారు. శనివారం వంగిమల పంచాయతీలోని గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీనే పింఛన్ అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న పింఛను లబ్ధిదారులకు ఒకటో తేదీ నే కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అందజేస్తుందన్నారు. పింఛన్లు పంపిణీ చేసేవారు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్నట్లు చెప్పారు. వంగిమళ్ళ తెదేపా నాయకులు కల్లూరి ప్రతాపరెడ్డి, మల్ రెడ్డి జయచంద్ర రెడ్డి, మల్ రెడ్డి వెంకట్రామిరెడ్డి, కల్లూరి యోగేశ్వర్ రెడ్డి, కల్లూరి విజయ్ కుమార్ రెడ్డి, మల్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, పాపి రెడ్డి గారి రామ్మోహన్ రెడ్డి, పాపి రెడ్డి గారి రవీంద్రారెడ్డి, మల్రెడ్డి రాజారెడ్డి, టి శేషరెడ్డి, ఏ శంకర్ రెడ్డి, మడతల వెంకట్రాంరెడ్డి, డైరెక్టర్ రత్నం, హనుమంతు, సుబ్బయ్య, డి నారాయణరెడ్డి, డి.వెంకట సుబ్బారెడ్డి, డి.రఘునాథరెడ్డి, మల్లికార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి, డి.రఘునాథరెడ్డి, మల్ రెడ్డి ఆదిరెడ్డి, పాపిరెడ్డి భాగ్య తదితరులు పాల్గొన్నారు

## 'ఏఎన్ఎం - విస్తా' యాప్‌ను వినియోగించాలి

- అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** అన్నమయ్య జిల్లాలో సమర్థవంతమైన పరిపాలన కోసం జిల్లాకు ప్రత్యేకంగా రూపొందించబడిన ఏఎన్ఎం విస్తా మొబైల్ అప్లికేషన్‌ను అధికారులందరూ వినియోగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులందరినీ ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలకు, జిల్లా పరిపాలనపై రూపొందించబడిన "ఏఎన్ఎం విస్తా" మొబైల్ అప్లికేషన్ పై శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ అప్లికేషన్లను తయారుచేసిన అమరావతి సాఫ్ట్వేర్ మేనేజ్మెంట్ మొబైల్ అప్లికేషన్ వినియోగించుకునే విధానాన్ని వివరించారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా జిల్లా అధికారులకు మున్సిపల్ కమిషనర్లకు ఎమ్మార్వోలకు ఎంపీడీవోలకు నిర్దేశించబడిన చేయబడిన దరఖాస్తులు, వాటి స్టేటస్ చూసుకోవచ్చని దీని ద్వారా పరిపాలన సమర్థవంతంగా మరియు సజావుగా జరుగుతుందని తెలిపారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో కిశోర వికాసం



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 1:** జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణం లోని గిరిజన గురుకుల పాఠశాలలో ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించే కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలం మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప, ట్రైబల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తులసి బాయి, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొన్నారు.బాలికలకు ఈరోజు " ఆరోగ్యవంతమైన నేను " అనే అంశంపైన ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి బాలికలకు అవగాహన కల్పించారు. ఆమె కౌమార దశలో కలిగే శారీరక మరియు మానసిక మార్పులు, రుతు చక్రం, రుతుక్రమం - పరిశుభ్రత, ఋతుక్రమాన్నితెలుసుకోవడం , రుతుక్రమంపై అపోహలు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ అంశాలపైన వీడియోలు ప్రదర్శించి బాలికలకు అవగాహన కల్పించారు.అలాగే రోజు అరగంట యోగా, సూర్యనమస్కారాలు ,ధ్యానం చేయడం వలన మానసిక ,శారీరక వత్తిడి తగ్గి చురుకుగా వుంటారని సూచించారు.జాన్ రెడ్డప్ప మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువు కోవాలని ,తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని , అమ్మాయిలకు చదువు భవిష్యత్తుకు బరోసా అని ,బాగా చదివి మంచి స్థాయికి వెళ్లాలని బాలికలకు సూచించారు. బాల్య వివాహాలు నిరోధించాలని ,బాల్యం లో వివాహాలు చేసుకోవడం వలన బాలికలకు జరిగే అనర్థాలను వివరంగా తెలియజేశారు.అలాగే పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుండి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాక్షించారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కే వనిత బాయి, అంగన్వాడి కార్యకర్తలు మంజుల , మనోహరమ్మ పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# చంద్రన్న పాలనలోనే పేదలకు భరోసా

## మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ





**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 1:** చంద్రన్న పాలనలోనే పేదలకు భరోసా లభించిందని.. రాష్ట్రంలో నేడు పెన్షన్ల పండుగ నడుస్తోందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు, ఈ సందర్భంగా ప్రతి నెల 1 వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీ లో జిల్లా ఇన్చార్జి మంత్రి సహచర మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు వారి ఇళ్ల దగ్గరే పింఛన్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, అలాగే దేశంలోనే ఎక్కడా లేని విధంగా వృద్ధులకు ప్రతి నెల రూ.4000/-, దివ్యాంగులకు రూ.6000/-, పూర్తి స్థాయి వైకల్యం, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు నెలనెల రూ.15000/- అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అన్నారు , నిస్సహాయుల జీవితాలకు నిండైన భరోసా అందించడమే లక్ష్యంగా సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఎంపిడిఓ కమలా బాయి, తహసిల్దార్ మారుతి,సహకార సంఘాల చైర్ పర్సన్ లు బెల్లాల చెరువు చంద్ర, రవిమోహన్, పాయల రమణ, చందమూరి గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, రవి నాయక్,బీజేపీ గంగాధర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి,గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, టీడీపీ నాయకులు జయరామ్, బీరే వేణుగోపాల్ రాయల్, సద్దాం, వెంకట రెడ్డి,ఉమర్ ఖాన్, ఏ పి ఎం బాబ్జి,పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, శ్రీనివాసులు, మనోహర్, లక్ష్మీపతి, విఆర్వో అశోక్ కుమార్, నిమ్మల కిష్ట, ప్రతాప్ నాయుడు, రోహిత్, రుద్ర, కలీమ్ ఖాన్‌తోపాటు జనసేన సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే





**గార్లదిన్నె , సూర్య వాస్తవం, నవంబర్ 1:** గార్లదిన్నె మండలం పాత కల్లూరు గ్రామంలో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , గార్లదిన్నె మండల మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి పింఛన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ, దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ల కోసం డబ్బును వ్యయం చేస్తున్న ఘనత కేవలం కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీ ఉదయమే ఇంటింటికీ పింఛన్ డబ్బులు అందజేస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తూ, అవ్వాతాతలకు ఇంటి పెద్ద కొడుకుగా, అక్కాచెల్లెమ్మలకు అన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. కల్లూరు గ్రామపంచాయతీకి రూ.29 లక్షల వ్యయంతో సిసి రోడ్లను, రూ.28.71 లక్షల వ్యయంతో డ్రైనేజీలను ఏర్పాటు చేశామని, రూ.10.49 లక్షల



వ్యయంతో తాగునీటి సమస్యలను పరిష్కరించామని, రూ.21.8 లక్షల వ్యయంతో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేశామని, రూ.42 లక్షల వ్యయంతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను మంజూరు చేశామని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున కల్లూరు గ్రామపంచాయతీకి గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. అనంతరం కల్లూరు గ్రామంలో ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు, అలాగే ప్లే గ్రౌండ్ అభివృద్ధి చేయాలని స్థానికులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని పలు సమస్యలపై కూడా స్థానికులు వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యంగా నీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈ విషయమై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు స్పందిస్తూ, ఎంపీ నిధులు మంజూరు చేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇళ్ల పట్టాలను అందజేస్తామని తెలిపారు.

**గత వైసీపీ ప్రభుత్వ తప్పిదమే రైతులకు రెవెన్యూ సమస్యలు**

పలువురు రైతులు భూ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలియజేయగా, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు స్పందిస్తూ గత వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్ల రైతుల భూములకు అనేక సమస్యలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి వారి భూములను అందజేసి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పాండు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ చేసిన వెంకట శివుడు

**పామిడి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** అవ్వాతాతలకు, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలకు, పేదలకు కొండంత భరోసా ధైర్యం ఇస్తున్న నెలసరి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ శనివారం పామిడి పట్టణంలోని 8,9వార్డులలో ఇంటింటికి వెళ్లి



లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్, సూపర్‌హిట్ గూర్చి వివరిస్తూ పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వనరుల చేత సంపద సృష్టించి పేదలకు పంచుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంవలే అబద్దాలతో కాల యాపన చేయమని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తూ ఉన్నదని వివరించారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కటి ఒక్కటిగా నెరవేర్చుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా సంక్షేమ పథంగా పరుగులు పెట్టిస్తున్నా రని, తెలుగుదేశం పార్టీ పేదలపార్టీ అన్నది ప్రజలు గ్రహించాలని అన్నారు. అనంతరం వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇదేవార్డులలో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన సందర్భంగా అమలుచేసిన పథకాలు, అభివృద్ధి వివరాలను స్వయంగా వెంకటశివుడు యాదవ్ ప్రజలకు వివరించారు. పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని, సంపద సృష్టించి, పేదలకు పంచుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అబద్ధాలతో సమయం వృధా చేయమని, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పేరా గాదిలింగప్ప, పెరమసాని రామాంజనేయులు, ప్రతాపరెడ్డి, సోమనాథ్‌రెడ్డి, వెంకటేష్‌చౌదరి, సుధాకర్ నాయుడు, రాము, గోపాల్, రవి, రమణ, శివశంకర్, శ్రీనివాసులు, రామకృష్ణ, రఫీ, బాబావాలి, లక్ష్మీనారాయణ. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## సామాజిక పింఛన్లు పంపిణీ

**కదిరి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** పట్టణంలోని 8 వార్డులోని రాజీవ్ గాంధీనగర్‌లో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్వచ్ఛభారత్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ రాగానే నిరాశ్రయులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు, రాష్ట్రప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలుస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు, అనంతరం ప్రతి ఒక్క పింఛన్దారులు ఇంటి వద్దకు వెళ్లి నిద్ర లేపి వారి యోగక్షేమాలు అడిగి కష్టనష్టాలలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భూమి వాళ్ళ మారుతి, రాజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో రాష్ట్ర అవతరణ దినోత్సవం




**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** గుత్తి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనము లో పెన్షనర్స్ అసోసియేషన్ కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వ ర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,సెక్రెటరీ రా మ్ మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు కొరకు ఆమరణ దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహా పురుషుడు. ఆంధ్రులకు ప్రాత భాషా యుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతము కృషి చేసిన మహనీయుడు. అమరజీవిగా ప్రజల హృదయాలలో నిలిచిపోయిన నిష్కలంకమైన వ్యక్తి అని మాహాత్మునిచే కీర్తించబడినా అవన్నీ కూడా పొట్టి శ్రీరాములుకే చెందుతాయి అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్, షేక్షావలి, నారాయణరెడ్డి, నారాయణ శెట్టి, దేవదాస్, చెన్నారెడ్డి, స్వామిదాస్, హస్సన్ అహమ్మద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బండారు శ్రావణి



**గార్లదిన్నె, సూర్య వాస్తవం, నవంబర్ 1:** గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీలో శనివారం కల్లూరు గ్రామ సమస్యను అందరి సమక్షంలో అర్జీని తీసుకొని తక్షణమే ఎమ్మెల్యే స్పందించారు. కల్లూరు గ్రామపంచాయతీకి అత్యవసరమైన బస్టాప్ సెంటర్, బస్టాండ్లో టాయిలెట్స్ నిర్మాణం, గ్రామ యువత మరియు పిల్లల కోసం ఒక ప్లేగ్రౌండ్, కల్లూరు గ్రామంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వాటర్ సమస్య వల్ల రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే చొరవకు, ప్రజాసేవ పట్ల అంకితభావానికి సదా రుణపడి ఉంటామని కల్లూరు గ్రామ పంచాయతీ ప్రజలు తెలియజేశారు. ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ మడుగు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

- జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, నవంబర్ 1:** రహదారి భద్రతా నియమాల అమలు.. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయడమే ధ్యేయంగా అనంత పురం నగరంతోపాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు.. జాతీయ/రాష్ట్రీయ రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు ముమ్మరం చేశారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని.. సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్‌లకు దూరంగా ఉండాలని సూచనలు చేశారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు తీసుకున్నారు. మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటోసైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలపై చర్యలు చేపట్టారు.



## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**కదిరి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలో పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెద్దన్నవారిపల్లిలో హెలీప్యాడ్ వద్ద మంత్రులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు మరియు జిల్లా మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపి బి. కే. పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మౌర్య భరద్వాజ్, కదిరి, రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ, సువర్ణ ఆనంద కుమార్, మహేష్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీ, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షురాలు పర్వీన్ భాను, పెనుకొండ ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ తదితరులు స్వాగతం పలికారు.

## వెంకయ్య నాయుడిని కలిసిన ప్రసాద్ బాబు





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** కడప పట్టణానికి శ్రీ జానుమద్ది స్మారక సాహిత్య మరియు గ్రంథాలయ సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి శనివారం విచ్చేసిన మాజీ ఉప రాష్ట్రపతి 'పద్మ విభూషణ్' డా.శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడిని కడప పట్టణంలోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబుని సుగవాసి పాలకొండ్రాయుడు గురించి వెంకయ్య నాయుడు అడిగారు. మరణించిన విషయం తెలిసి సంతాపం తెలిపారు.

# కదిరి అభివృద్ధికి పైసా ఖర్చు చేయని జగన్

### చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి పరుగులు
### ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట



**శ్రీసత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కదిరి నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క నయా పైసా కూడా ఖర్చు చేయలేదని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆలోచనలు కొత్తగా ఉన్నాయని, ప్రజల్లో ఉన్న ఆర్థిక అసమానతలు రూపుమపాలని ఆలోచన రావడం భగవంతుడు ఇచ్చిన వరమన్నారు. ఈ ప్రాంతం మీద వెళ్లిన హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ లో నీళ్లు ఇవ్వలేదు. కాలువలో జగన్ భాగస్వామ్యం నయా పైసా కూడా లేదు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మొదటి 4 నాలుగు నెలల్లోనే మీ మండలానికి నీళ్లు ఇచ్చారని పేర్కొన్నారు. రెండవ క్వార్టర్‌లో కొండారెడ్డి చెరువు, ఇతర చెరువుల మరువ పారింది. ఈ ప్రాంత ప్రజానీకానికి ఇచ్చిన నమ్మకాన్ని మీకు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. మీరు సీఎం అయ్యాక హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ భూములు తడపడమే కాకుండా. కాలువ ద్వారానే పులివెందులకు నీళ్లు ఇచ్చి ప్రజానీకాన్ని ఆదుకున్నారన్నారు. 20 ఏళ్ల పాటు మీతో రాజకీయంగా కలిసి నడుస్తున్నామని, అధికారంలోకి వచ్చాక నిఖచ్చిగా పనిచేస్తున్నామని వివరించారు. పేదవాడి జీవితంలో మార్పు తెస్తున్నాం.. మాప్రాంత అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మీరు హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని పారిస్తుంది మీరు హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని పారిస్తుంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం రక్తాన్ని వారిస్తున్నాడని వివరించారు. తన సొంత బాబాయిని హతమార్చడానికి కదిరిలోనే గొడ్డలి కొనుక్కొని పోయారని పేర్కొన్నారు.

## ఆకట్టుకుంటున్న లెక్చరర్ సుందర మోహన రెడ్డి వ్యాఖ్యానం

- ముఖ్యమంత్రి పర్యటనలకు ప్రత్యేక ఆహ్వానం



**శ్రీసత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 1:** కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులు గా పనిచేస్తున్న సుందర మోహన రెడ్డి జిల్లా స్థాయిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ అధికారుల మన్ననలు పొందుతున్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జరిగే స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవాలకు అచ్చ తెలుగులో వ్యాఖ్యానం చేస్తూ అందరి హృదయాలలో చోటు సంపాదించుకున్నారు. ఇటీవల కొత్త చెరువులో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి విద్యార్థులకు వ్యాఖ్యాతలుగా శిక్షణను ఇవ్వడమే గాక తాను కూడా వ్యాఖ్యాతగా వ్యవహరించి ఉన్నతాధికారుల అభినందనలు అందుకున్నారు. గోరంట్లలో జరిగిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారి సమావేశానికి కూడా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. నిన్నటి రోజున తలుపుల మండలం పెద్దన్నవారి పల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్వయంగా ముఖ్య మంత్రి గారే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలోనూ వ్యాఖ్యాతగా వ్యవహరించి సభికులను అలరించి తన పాత్రను చక్కగా పోషించారు. సీనియర్ అధ్యాపకులుగా వందలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఈయన వ్యక్తిత్వ వికాస నిపుణులుగా, మానవతా విలువల ఆవశ్యకతను వివరిస్తూ అనేక సమావేశాలకు హాజరై ప్రసంగించారు. సామాజిక మాధ్యమమైన యూట్యూబ్ చానెల్ లో న్యూస్ రీడర్ గా రాణించారు. మరో వైపు భారత, భాగవత, భగవద్గీతల పై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. టీటీడీ వారు ప్రతి ఏటా నిర్వహించే భగవద్గీత పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు అనేక సాహితీ సమావేశాలకు అతిథిగా, అధ్యక్షులుగా హాజరై తెలుగు భాషను పరిరక్షించడానికి కృషి చేస్తున్నారు.

# విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

### ఐక్యతతోనే హక్కులు సాధిద్దాం -గోరంట్లలో యోగి వేమన విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ, భారీ ర్యాలీ





**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 1:** విద్యతోనే అన్ని రంగాల్లో సమాజంలో ముందు కెళ్లడానికి సాధించడానికి సాధ్యమవుతుందని రెడ్ల సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల బస్ షెల్టర్ పక్కన ప్రజా కవి మహాకవి యోగివేమన విగ్రహం ఏర్పాటుకు గోరంట్ల రెడ్ల సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ర్యాలీగా శ్రీ చౌడేశ్వరి దేవాలయం వద్ద నుండి ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకొని ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలతో గోరంట్ల మండలం రెట్ల ప్రథమ ఐక్య సమ్మేళనం కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ల సంఘం నాయకులు మాట్లాడుతూ.. గోరంట్ల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా యోగివేమన విగ్రహం ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అయితే కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి యోగి వేమన విగ్రహం ఏర్పాటుకు అన్ని అనుమతులతోపాటు స్థలం ఇవ్వడం అభినందనీయమన్నారు. అదేవిధంగా సమాజంలో రెడ్లు పేదరికంలో ఇంకా ఉన్నారని అయితే రెట్లు సమాజాన్ని పెంచి పోషించే స్థాయికి ఎదగాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినాసమస్య వచ్చినప్పుడు ఐక్యతగా ఉండాలన్నారు. రాజకీయాలను వర్గ విభేదాలను పక్కనపెట్టి మన హక్కులు సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఐక్యతకు మారుపేరు రెడ్లు వస్తారని వాటిని మనం నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు,అనంతరం పలు సమస్యలపై చర్చించి సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రెడ్ల సంఘం నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాధాకృష్ణకు మాతృ వియోగం

- శతాధిక వృద్ధురాలు నరసమ్మ మృతి

**తిరుపతి, సూర్య వాస్తవం, నవంబర్ 1:** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ తల్లి గారైన కేతారి నరసమ్మ (103) శనివారం సాయంత్రం పరమపదించారు. నరసమ్మకు 8 మంది సంతానం. ఆరు మంది కుమారులు, ఇద్దరు కుమార్తెలుకు జన్మనిచ్చారు. నరసమ్మ తిరుమల నగర్ లో ఈశానేశ్వర శివాలయం ను ఏ ఒక్కరి దగ్గర చేయి చాసి విరాళాలు సేకరించకుండా తన నిధులు తో శివాలయం నిర్మాణం చేసి తన భక్తి విశ్వాసములు చాటుకున్న ఆదర్శ మాతృమూర్తి కి అశ్రు నివాళులు. ఈమె మృతికి సమాచారం అందుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, నగర కార్యదర్శి జె విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్ర శేఖర్ రెడ్డి, %గూ×ూఖీ% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్ డి రవి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, వీధి విక్రయ దారుల సంఘం జిల్లా కార్యదర్శి సి హెచ్ శివ కుమార్ తదితరులు ఆమె పార్థీవ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు. పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నరసమ్మ సంపూర్ణ జీవితాన్ని గడపిందని అన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854